మన
# క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :93 | సోమవారం 03 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




# కేసీఆర్ అంటే కాళేశ్వరం..
## కాంగ్రెస్ అంటే శనీశ్వరం
### : కేటీఆర్


2 లో

కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి చురకలు


2 లో

వరంగల్‌లోని మామునూరులో ఎయిర్ పోర్ట్ క్లియరెన్స్‌కు కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ నేపథ్యంలో ఆ క్రెడిట్ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనంటూ ఆ పార్టీ అగ్రనేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అలాంటి వేళ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన చురకలంటించారు. తెలంగాణ సీఎం రేవంత రెడ్డి కన్ఫ్యూజన్‌లో ఉన్నట్లు ఉన్నారన్నారు.

ఎయిర్ పోర్టులు నిర్మించేది ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అని గుర్తు చేశారు. అంతేకాని రాష్ట్రప్రభుత్వాలు కాదంటూ చురకలంటించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూసేకరణ మాత్రమే చేస్తుందని ఆయన వివరించారు.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డులు
### : డిప్యూటీ సీఎం భట్టి


2 లో

సినిమా రంగంలో విశేష ప్రతిభ కనబర్చే వారికి ఇవ్వనున్న గద్దర్ అవార్డులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. వచ్చే ఉగాది నుంచి గద్దర్ ఫిలిం అవార్డులను ప్రదానం చేస్తామని ఆయన తెలిపారు. ఆదివారం (మార్చి 2) హైదరాబాద్?లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో శ్రీభక్త రామదాసు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మంత్రి సీతక్క జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సంగీత నాటక అకాడమీ సభ్యులు సత్కరించారు.

# బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చలాకీ కాల్చి వాత పెట్టండి

- వనపర్తి అభివృద్ధికి 721 కోట్ల పనులకు సీఎం శంకుస్థాపన
- "పాలమూరు ద్రోహి కేసీఆర్"
- "రైతుల అకౌంట్లలోనే భరోసా డబ్బులు వేసాం"
- "కిషన్ రెడ్డి తెలంగాణకు మీ మోదీ ఏమిచ్చారు?"
- "పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక ఉద్యోగం కూడా ఇచ్చాడా?"
- "బీఆర్ఎస్, బీజేపీ రైతులను మభ్యపెడుతున్నాయి"
- "కృష్ణా జలాల అన్యాయానికి కేసీఆర్ కారణం"
- "తెలంగాణ అభివృద్ధికి అడ్డుగోడలా బీజేపీ, బీఆర్ఎస్"
- "మేం భయపడం - మీ మోదీ, ఈడీ, సీబీఐ ఎన్ని చేసినా"

సీఎం రేవంత్ రెడ్డి సవాల్


2 లో

వనపర్తి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు, అలాగే వనపర్తి నియోజకవర్గంలో రూ. 721 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వనపర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. వనపర్తితో నాకు ఎంతో అనుబంధం ఉంది. నాకు వనపర్తి చదువుతో పాటు సంస్కారం నేర్పింది. వనపర్తి మాజీ ఎమ్మెల్యే ఇక్కడి రాజకీయాలను కలుషితం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ నీటి ప్రాజెక్టులు నిర్మించింది. వనపర్తిలో గతంలో ధన ప్రభావం, కక్ష రాజకీయాలు ఉండేవి కావు.

# నిజాయితీ ఉంటే
## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై విచారణ జరిపించు..
### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు


2 లో

మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపరమైన విషయాలు నిర్లక్ష్యం చేసి ఆదరబాదరగా ఎస్ఎల్బీసీ పనులు పరిగెత్తించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యు కుహరంలోకి నెట్టారు. వారి ప్రాణాలు బలితీసుకొని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారని మండిపడ్డారు. నీకు నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు! దోషులు ఎవరో తేల్చు అని హరీశ్‌రావు సవాలు విసిరారు. పచ్చి అబద్ధాలు, పిచ్చి సెంటిమెంట్లు నోటికి వచ్చినట్టు కారు పూతలు బంద్ చెయ్ అని మండిపడ్డారు. ఒర్రితే పనులు కావు ఒళ్ళు వంచి పని చేస్తే పనులవుతాయని స్పష్టం చేశారు.

# రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరు
### డిప్యూటీ సీఎం భట్టీ

- రాష్ట్రంలో దుర్మార్గమైన ప్రతిపక్షం ఉంది
- బిఆర్ఎస్ మాదిరిగా మాది గడీల పాలన కాదు
- రుణమాఫీ చేసి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం
- కులగణనలో పాల్గొనని నేతలు మమ్మల్ని విమర్శిస్తారా?
- తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది"
- డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు


2 లో

## నేటిమాట

"శక్తిని సక్రమంగా ఉపయోగించండి, అది సృష్టించగలిగిన మార్పును మీరు చూడగలుగుతారు."



-ఇందిరా గాంధీ

# ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్.. అన్ని సీఎం రేవంత్ రెడ్డినే..
### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్.. అన్నీ సీఎం రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో శాఖాధిపతులు కేవలం ఉత్సవ విగ్రహాలే అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.


2 లో

మరి సీఎస్, డీజీపీ, పీసీసీఎఫ్‌లు కేవలం ఏసీ గదుల్లో కూర్చోని లక్షల జీతాలు తీసుకోవడానికేనా? కేటీఆర్, హరీష్ రావు మీద అక్రమ కేసులు, పీసీసీఎఫ్‌ను బైపాస్ చేయడం చూస్తే నిజమే అనిపిస్తుంది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనలో తప్పులేదు, కానీ బిజినెస్ రూల్స్ ఫాలో కావాలి కదా? రేపు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు అవుతారు? అసలే మీ దురాశలకు, తప్పులకు రోజూ అధికారులను బలిచేస్తున్నరు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# ఇది ఒక విపత్తు.. రాజకీయాలొద్దు..
### బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

SSLBC టన్నెల్ ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు..ఈ ఘటన అనుకోకుండా జరిగిందని, ఇది ఒక విపత్తు అని.. దీనిపై రాజకీయం చేయొద్దని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని.. సమస్య పరిష్కారానికి అన్ని పార్టీలు సలహాలు ఇవ్వొచ్చని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రెస్క్యూ టీములు ఆనవాళ్లే గుర్తించాయని.. ఇంకా క్లారిటీ రావాల్సి ఉందని అన్నారు. ఈ ప్రమాదం జరగగానే సంబంధిత మంత్రి, లోకల్ మంత్రి ఘటనాస్థలికి వచ్చారని అన్నారు. విపక్షాలు వాళ్ళ మెదడులో ఉన్న బురదను మాపై చల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్.


2 లో

# సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు టైం దొరికింది

ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లేందుకు సీఎం రేవంత్ రెడ్డికి 8 రోజుల వరకు టైమ్ దొరకలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యంగ్యంగా ఆరోపించారు. తెలంగాణలో పాలన పడకేసిందని ఆయన విమర్శించారు. పాలన చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్రం కార్యాలయంలో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లేకుండా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి వచ్చారని.. ఓ వేళ రాహుల్ గాంధీని కలిస్తే.. ఒక్క ఫోటో కూడా ఎందుకు విడుదల చేయలేదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.


2 లో

# కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు మత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు.కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

**సారీ రాజన్న నా మీద కోపం.. నీ మీద తీసిండ్రూ**

మీకే కాదు ఎవరికి అన్యాయం జరిగినా కాపాడుకుంటామని.. నామీద కోపంతో సిరిసిల్ల కలెక్టర్ నిన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపిండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రైతు రాజిరెడ్డితో అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో ఇటీవల అక్రమ కేసుతో జైలుకు వెళ్లి వచ్చిన రైతు రాజిరెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కూడా కక్ష సాధింపు రాజకీయాలు చేయాలి అనుకుంటే వీళ్ళు ఎవరైనా మిగిలే వాళ్ళు కాదు కదా అన్నారు. బాధపడకుర్రి.. భయపడకుర్రి.. ఎవ్వలకేమైనా ఇదే రకంగా కాపాడుకుంటా.. అండగా ఉండి ఆదుకుంటానని భరోసానిచ్చారు కేటీఆర్. గరీబోళ్లకు కులం మతం ఉండదు.. నీకు నిజంగా అసైన్డ్ భూమి ఉంటే ఉండనీ.. ఎందుకు ఉండొద్దు. అసైన్డ్ భూమి అనేదే పేదలకు ఇచ్చేది కదా అని కేటీఆర్ పేర్కొన్నారు.

10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. కేసీఆర్ మన ప్రభుత్వ పాలనలో.. మన పని మనం చేసుకుంటూ.. ప్రజలకు అండగా ఉండమన్నారు. కాంగ్రెసోళు వచ్చినా, బీజేపోళ్లు వచ్చినా వాళ్లకు లాభం చేసినం కానీ నష్టం చేయలేదని కేటీఆర్ తెలిపారు.

ఒక పేదోడు బతుకుదెరువు కోసం టీ స్టాల్ పెట్టుకుంటే దాన్ని కూడా తీసేసిన దరిద్ర ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని కేటీఆర్ మండిపడ్డారు. మళ్లా మంచి రోజులు వస్తాయనీ ఇప్పుడు, అప్పుడు మీకు అండగా నేనే ఉంటానని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం ఉన్న చెప్పండి.. అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతకుముందు రాజిరెడ్డి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు సైతం ధైర్యం చెప్పారు.

**అధైర్య పడొద్దు అండగా ఉంటా.. కేటీఆర్ టీ స్టాల్ నిర్వాహకుడికి కేటీఆర్ భరోసా**

ఆదివారం సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంలో కేటీఆర్ టీ స్టాల్ నిర్వాహకుడు బత్తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కేటీఆర్‌ను కలిశారు. నేను ఎవరికీ ఏ అన్యాయం చేయలేదు సార్ అని విలపించాడు. నా పని ఏందో నేను చేసుకొని బతుకుతుంటే కలెక్టర్ వచ్చి బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న మా టీ స్టాల్‌లో మీ ఫొటోను చూసి నా హొటల్ మూయించాడని కేటీఆర్‌తో గోడు వెళ్లబోసుకున్నారు.

రెండు రోజుల తర్వాత వచ్చి సామానుతో సహా హొటల్ డబ్బానే అధికారులు ఎత్తుకెళ్లారని వాపోయారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అధైర్య పడొద్దు.. నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రూ.10 లక్షలు ఖర్చయినా సరే శాశ్వత ఉపాధి చూపిస్తా.. మంచి టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసుకో వారం, పది రోజుల్లో వచ్చి నేనే ప్రారంభిస్తా అని చెప్పారు. అద్దె భారం లేకుండా ప్రత్యామ్నాయ మార్గం నేనే చూపిస్తా అని కేటీఆర్ హామీనిచ్చారు

# సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు టైం దొరికింది

పేరుకు మాత్రం పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి సైతం బీసీలకు ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌కు ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓ ఉన్నతాధికారి.. గత ఐదేళ్లుగా డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డికి పట్టు లేదన్నారు.

**మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు..**

ఇక వరంగల్‌లో ఏర్పాటు కానున్న మమునూరు ఎయిర్ పోర్ట్ గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయన స్పష్టం చేశారు. గద్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే తన ఫొటోలను కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల్లో వేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలంతా తిరిగి తమ సొంత గూటికి వెళ్లేందుకు సిద్ధమవుతోన్నారన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సౌమ్యుడని.. ఆయనపై మాట్లాడే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదన్నారు.

**దుస్థితిలో సీఎం రేవంత్ రెడ్డి..**

ఆరు మంత్రి పదవులను భర్తీ చేసుకోలేని దుస్థితిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని చెప్పారు. ప్రధాని మోదీతో కలిసిన ఫొటో అధికారికంగా విడుదల చేశారని.. మరి రాహుల్ గాంధీని కలిసిన ఫోటో ఎక్కడ? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ రఘునందన్ రావు సూటిగా ప్రశ్నించారు. త్రిభాషా సిద్ధాంతానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

**ఎవరికి భయపడి రాస్తున్నారు..**

అలాంటి కాంగ్రెస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అయినా.. తెలంగాణలో ఉర్దూ భాష ఎందుకు రాస్తున్నారని ప్రశ్నించారు. 90 శాతం ప్రజలకు ఉర్దూ రాకున్నా.. బోర్డులపై ఎందుకు ఆ భాషను రాస్తున్నారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎవరికి భయపడి ఉర్దూ భాష రాస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు.

**సీఎం రేవంత్‌కి ఎంపీ రఘునందన్ సవాల్..**

అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అనుమతి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడరని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. మరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏ భాషలో మాట్లాడతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత విమర్శలపై తాము మాట్లాడగలమని కానీ.. సిద్ధాంతం మీద.. ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధమన్నారు. వేదిక, సమయం చెప్పాలంటూ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు.

**సీఎం రేవంత్‌కు చురకలు..**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ఏసీబీ కేసు పెట్టిందని.. దానికి కేంద్రానికి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. అయితే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారన్నారు. అయినా.. గతంలో ఏసీబీ అరెస్ట్ చేసిన విషయాన్ని మరిచిపోయినట్లు ఉన్నారంటూ సీఎం రేవంత్‌కు చురకలంటించారు.

**అప్పుడే డిలిమిటేషన్ జరిగేది..**

బయ్యారం స్టీల్ ప్లాంట్ ఫీజిబులిటీ ఉంటేనే ఇవ్వాలని పునర్విభజన చట్టంలో ఉందని.. కానీ దానికి ఫీజిబులిటీ లేదని తేలిందన్నారు. డిలిమిటేషన్ జరగాలంటే.. ముందు జనగణన జరగాల్సి ఉందన్నారు. ఇక తమిళనాడు సీఎం స్టాలిన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పదేళ్లు కావస్తోందని.. ఆయన ముఖం చెల్లకే హిందీ భాష, డిలిమిటేషన్ అంశాలతో తన కొడుకుని ముఖ్యమంత్రిని చేయ్యాలని అనుకొంటున్నారన్నారు. అయితే 2026 చివరలోనే డిలిమిటేషన్ జరిగేదని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి చురకలు

మొదటి పేజీ తరువాయి

మీరు అధికారంలోకి వచ్చే నాటికీ తెలంగాణ రాష్ట్రం సర్ ప్లస్ ( నిధులు మిగులు) రాష్ట్రంగా ఉందని.. కానీ నేడు అదే రాష్ట్రం అప్పుల పాలు ఎలా అయిందో జవాబు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పి.. వాటిని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆగం చేశాయంటూ మండిపడ్డారు.

తాము మాట ఇచ్చామని.. అందుకు అనుగుణంగా వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అందుకోసం ఎంత తొందరగా భూసేకరణ చేస్తారో చూస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సవాల్ విసిరారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, నిజామాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇక ఆ యా ప్రాంతాల్లో భౌగోళిక పరంగా సాధ్యాసాధ్యాలపై తమ టెక్నికల్ టీం సర్వే చేస్తుందన్నారు.

మామునూరులోఎయిర్ పోర్టు ఏర్పాటుకు కేంద్రం శనివారం అంటే.. మార్చి 1వ తేదీన గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు మామునూరులో ఎయిర్ పోర్ట్ వద్ద కాంగ్రెస్, బీజేపీ కేడర్ల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.

ఈ ఎయిర్ పోర్ట్ ఘనత తమదంటే తమదంటూ ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి పుష్పాభిషేకం చేసేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నించాయి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల చిత్ర పటాలతో కూడిన ఫ్లెక్సీలతో మామునూరు ఎయిర్ పోర్ట్ వద్దకు చేరుకుని బిగ్గరగా నినాదాలు చేపట్టారు. వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రయత్నించాయి. వారి ప్రయత్నాన్ని బీజేపీ శ్రేణులు అడ్డుకున్నాయి.

ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను శాంతింప చేశారు. ఇక రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఇదే తరహాలో వ్యవహరించడంతో .. కేంద్ర మంత్రిపై విధంగా స్పందించారు. అంతేకాదు.. ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదని.. ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా నిర్మిస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చలాకీ కాల్చి వాత పెట్టండి
## సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

వనపర్తి విద్యార్థిగా తెలంగాణకు కీర్తి తెచ్చేలా పని చేస్తా. బీఆర్ఎస్, బీజేపీ ఏకమై రైతులను మభ్య పెట్టాలని చూస్తున్నాయి. రూ.21వేల కోట్ల రుణమాఫీ జరిగిందా.. లేదా..? రైతులను అడగండి. వనపర్తి ఆత్మగౌరవం నిలబట్టే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తా. వనపర్తి విద్యార్థిగా తెలంగాణకు కీర్తి తెచ్చేలా పని చేస్తా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లలో వేశాం. 200 యూనిట్ల కరెంట్ ఇచ్చింది నిజం కాదా..? రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఆడబిడ్డలకు ఇస్తున్నాం. ఆడబిడ్డలు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చలాకీ కాల్చి వాత పెట్టండి. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. కేసీఆర్ గ్రహణం పట్టి గతంలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యమయ్యాయి. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తున్నాం. బీజేపీ, బీఆర్ఎస్ అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయి' అని సీఎం చెప్పుకొచ్చారు.

'డ్వాక్రా సంఘాలకు శిల్పారామంలో మూడున్నర ఎకరాలు ఇచ్చాం. 150 షాపులలో అక్కడ డ్వాక్రా మహిళలు ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. మహిళలు సోలార్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. 4లక్షల 50వేల ఇళ్లు ఆడబిడ్డలకు మంజూరు చేశాం. పదేళ్లలో కేసీఆర్ ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా..? ఏడాదిలో 55,163 ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చాం. పాలమూరు బిడ్డల గురించి కేసీఆర్ ఏనాడైనా పట్టించుకున్నారా..? పాలమూరు ద్రోహి కేసీఆర్. మీ హరికథలు, పిట్ట కథలు నడవవు కేసీఆర్. సమయం చూసి ఎలా వాత పెట్టాలో మాకు తెలుసు. ఎస్ఎల్‌బీసీ ఘటనపై సీఎం మాట్లాడారు. 8 మంది చనిపోవడానికి కారణం నువ్వు కాదా కేసీఆర్..!' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

'మేం 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం. పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారు. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..? పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదు.. బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? ఎస్ఎల్‌బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడంతో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..? ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ చూడలేదా..? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా..?' అని సీఎం ప్రశ్నించారు.

రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు..? పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనే. కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారింది. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను. పాలమూరు ను పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడు' అని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సమస్యంతా కిషన్ రెడ్డితోనే.. సీఎం సంచలన ఆరోపణలు..**

సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఎల్‌బీసీలో 8 మంది ప్రాణాలు పోవడానికి కేసీఆరే కారణం అని అన్నారు. పదేళ్లు పాలమూరు వలసల గురించి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని సీఎం నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరు ద్రోహి కేసీఆర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణలో ఇచ్చింది రెండు ఉద్యోగాలేనని.. ఒకటి కిషన్ రెడ్డిది.. రెండోది బండి సంజయ్‌కి అని సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాది కాకుండానే తమను దిగిపోమ్మంటున్నారని.. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నారంటూ విమర్శలు గుప్పించారు.

వరంగల్ ఎయిర్‌పోర్టును తామే తెచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని.. ప్రాజెక్టు వస్తే మోదీ ఖాతాలోకి.. రాకపోతే రేవంత్ రెడ్డి ఖాతాలోనా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్ రెడ్డి ఏం చేశారని సీఎం నిలదీశారు. తన కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం కావడం కడుపు మంటగా ఉందా.. అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి తన కాళ్లలో కట్టెలు పెట్టే పని చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మెట్రో, ఆర్ఆర్ఆర్ విస్తరణను అడ్డుకున్నది కిషన్ రేడ్డే అని మరోసారి ఆరోపించారు సీఎం. ఎంపీలందరితో కలిసి ప్రధాని మోదీ వద్దకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

'కిషన్ రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం దర్యాప్తు సంస్థల పేరుతో బెదిరింపులకు పాల్పడుతారు. మేం భయపడం.' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానే కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లానని.. రాష్ట్రానికి ఇవి కావాలని అడిగినట్లు సీఎం చెప్పారు. కిషన్ రెడ్డికి మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఓటు వేయలేదా అని సీఎం ప్రశ్నించారు. 'పాపం ప్రధాని మోదీకి మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. ప్రధాని మోదీకి చేయాలని ఉన్నా.. కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు.' అంటూ కేంద్ర మంత్రిపై సీఎం తీవ్ర ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి తన రహస్య మిత్రుడు కేసీఆర్ దిగిపోయాడనే బాధలో ఉన్నాడని.. తెలంగాణకు సమస్య మోదీతో కాదని.. కిషన్ రెడ్డితోనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డులు: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. వాగ్గేయకారులకు, కళాకారులకు మా ప్రజా ప్రభుత్వం గౌరవం ఇస్తోందని తెలిపారు. సినీ ఇండస్ట్రీ వారితో పాటు వాగ్గేయకారులు, నాటకాలు వేసే వారికి కూడా అవార్డులు ఇస్తామని పేర్కొన్నారు. గానం అందరికీ వచ్చే కళ కాదని.. దానిని గౌరవంగా భావించాలన్నారు.

కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని.. మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగానే సినీ రంగంలో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఇచ్చే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే.. నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నామని తెలిపారు

# నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై విచారణ జరిపించు.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు

మొదటి పేజీ తరువాయి

15 నెలలు అయినా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం అని హరీశ్‌రావు విమర్శించారు. అసలు వాస్తవాలు మీకు తెలియక కాదు, అతి తెలివితో జనాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం నీది అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 3900 కోట్లు ఖర్చు చేసి ఎస్ ఎల్ బీ సీ సొరంగం 11.48 కిలోమీటర్లు తవ్విన విషయాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. నిధులు ఖర్చు చేయకుండానే 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు అయ్యాయా? మీ హయాంలో డిండి ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదనేది అది అసలు నిజమని చెప్పుకొచ్చారు.

కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనులు ఆగలేదు కనుకే రేవంత్ రెడ్డి అపుడు ఏం మాట్లాడలేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ అంటే పచ్చని పంటలు, రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్దాలు అని ప్రజలకు స్పష్టంగా అర్థమైందని తెలిపారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో మర్యాదపూర్వక సంబంధాలను నిర్వహించామన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి తరపున సూట్ కేసులు మోయలేదని.. ప్రజాభవన్‌లో కూర్చోబెట్టి పాదసేవ చేయలేదని.. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టలేదని తెలిపారు.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యథేచ్ఛగా రోజుకు 10వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నడని హరీశ్‌రావు తెలిపారు. ఇదేందని మేం ప్రశ్నిస్తే అడ్డుకోవాల్సింది పోయి, మా మీద రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. నీకు చాతనైతే కృష్ణా నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. బీజేపీతో పగలు కుస్తీ రాత్రి దోస్తీ అని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ఎందుకు ఆపారని ప్రశ్నించారు. బీజేపీకి ఎందుకు స్వాగతం పలికారని అడిగారు. ఇప్పటివరకు ప్రమాదంపై బీజేపీ పల్లెత్తు మాట మాట్లాడలేదని అన్నారు.

ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై ఎన్డీయే స్పందించదని.. చిన్నారెడ్డి చేసిన ఆరోపణలపై సీబీఐ, ఈడీ, ఐటీ విచారించవని హరీశ్‌రావు విమర్శించారు. ఒకరు కొట్టినట్టు, మరొకరు ఏడ్చినట్టు చేసే డ్రామాలు బంద్ చేయాలన్నారు. ఇద్దరు కలిసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టకండని సూచించారు.

# రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరు డిప్యూటీ సీఎం భట్టీ

రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్, మంత్రులతో కలిసి వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, అది చూడకుండా బీఆర్ఎస్ విమర్శలకు దిగుతోందని అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన ప్రతిపక్షం ఉందని, బీఆర్ఎస్ మాదిరిగా తమది గడీల పాలన కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తాము బీఆర్ఎస్ మాదిరిగా మాట ఇచ్చే తప్పే రకం కాదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న పథకాలను అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా భట్టీ అన్నారు. కులగణనలో పాల్గొనని నేతలు మమ్మల్ని విమర్శిస్తారా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేశామని, జాతరలాగా సంక్షేమ పథకాలుఅమలు చేస్తున్నామని భట్టీ తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ లాగా పథకాలు ఎందుకు అమలు చేయలేదో బీఆర్ఎస్ ను ప్రశ్నించాలని కార్యకర్తలకు సూచించారు.

# ఇది ఒక విపత్తు.. రాజకీయాలొద్దు.. బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

మొదటి పేజీ తరువాయి

ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు నీళ్లివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 2014 నాటికి 32 కిలోమీటర్ల మేర టన్నెల్ పూర్తయ్యిందని.. పదేళ్ల పాలనలో కేసీఆర్ టన్నెల్ ను పక్కన పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే టన్నెల్ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా చేపట్టామని అన్నారు. అనుకోని విధంగా టన్నెల్ లో విషాదం జరిగిందని అన్నారు. ఈ ప్రమాదంలో 8మంది గల్లంతు కావటం బాధాకరమని అన్నారు సీఎం రేవంత్.

ఘటన జరిగిన మరుక్షణం నుండి రెస్క్యూ చేస్తున్నామని.. జాతీయ, అంతర్జాతీయ టెక్నీషియన్లను పిలిపించి రెస్క్యూ చేపట్టామని అన్నారు.

# ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్.. అన్ని సీఎం రేవంత్ రెడ్డినే.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్.. అన్నీ సీఎం రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో శాఖాధిపతులు కేవలం ఉత్సవ విగ్రహాలే అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

మరి సీఎస్, డీజీపీ, పీసీసీఎఫ్‌లు కేవలం ఏసీ గదుల్లో కూర్చోని లక్షల జీతాలు తీసుకోవడానికేనా? కేటీఆర్, హరీష్ రావు మీద అక్రమ కేసులు, పీసీసీఎఫ్‌ను బైపాస్ చేయడం చూస్తే నిజమే అనిపిస్తుంది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనలో తప్పులేదు, కానీ బిజినెస్ రూల్స్ ఫాలో కావాలి కదా? రేపు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు అవుతారు? అసలే మీ దురాశలకు, తప్పులకు రోజూ అధికారులను బలిచేస్తున్నరు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.


నేడు అటవీ శాఖలో ఉన్నత స్థాయి అధికారికి చెప్పకుండా ఆ శాఖ అధికారులను విదేశీ పర్యటనకు పంపడం అనేది అధికారులను అణిచివేసే కుట్రే. ముఖ్యమంత్రికి తెలియకుండా మంత్రి వర్గమో లేదా ఎమ్మెల్యేలో విదేశాలకు వెళ్తే సీఎం ఏం చేసేవారు? ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డోబ్రియాల్ సీనియర్ అండ్ సిన్సియర్ ఆఫీసర్. ఈ అధికారికి ఒక మాటైనా చెప్పకుండా ఇతర అధికారులను విదేశీ పర్యటనకు పంపడం ఆ అధికారిని అవమానించడం కాదా? హెచ్‌వోడీ రికమెండేషన్ లేకుండా అసలు భారత ప్రభుత్వం ఏ విధంగా పొలిటికల్ క్లియరెన్స్ ఇచ్చింది?? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

క్రాంతి
తెలంగాణ
epaper.krtvnews.com

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

## రూ.99లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

## కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.

ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.99లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి గారు,శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి గారు ,లూకాస్ ,రాఘవేందర్ గారు ,భవాని గారు ,రాఘవీర్ గారు ,ఇందుమతి ,కవిత ,కె న్ చారి ,ఉమా మహేశ్వర్ రావు ,సంతోష్ ,లుద్ రెడ్డి ,పాండు ,అదంకి యాదగిరి ,పూస శ్రీనివాస్ ,రాజు ,సాయి బాబా ,ఏ శ్రీనివాస్ ,లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు

# - రైతే రాజు అన్న కాంగ్రెస్ కి

# - రైతు బాధలు కనబడుతలేదా ??

## అన్నం పెట్టే రైతుకు - సున్నం పెడతారా ?? ..

## బిఎస్పీ పార్టీ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుంది ...

## నష్టపోయిన రైతులను కలిసిన బీఎస్పీ మండల అధ్యక్షులు గణేష్ చారి ...



క్రాంతి దినపత్రిక // నూగురు వెంకటాపురం ( మార్చి 2 ) : మండల కేంద్రం సమీపంలోని బర్లగూడెం పంచాయతీ పరిధిలో హైటెక్ సిన్జెండా కంపెనీ మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను కలిసిన బిఎస్పి మండల అధ్యక్షులు గణేష్ చారి గత 15 రోజుల నుండి రైతులు నష్టపోయామని తమ గోడు ను కలెక్టర్ కు వివరించిన ఫలితం లేకపోయిందని కనీసం ఏ అధికారి వచ్చి పంటలను చూసి వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరంకు టన్ను దిగుబడి కూడా రాలేదని రైతు పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నారా లేరా అని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క కి రైతుల గోడు తెలవట్లేదా , రైతుల పక్షాన మాట్లాడే బాధ్యత మంత్రిపై లేదా అని మండిపడ్డారు. ప్రతిపక్షం పూర్తిగా హైటెక్ సీన్జెండా కంపెనీలకు మద్దగా ఉంది అని అన్నారు. బిఎస్పి పార్టీ రైతుల పక్షాన పోరాడుతుంది, అండగా ఉంటుంది అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఎకరానికి రెండు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తున్న ఈ దొంగ, దోపిడి కంపెనీలను తన్ని తరిమేసే రోజు దగ్గరపడిందని దళారులను హెచ్చరించారు .వందమందికి పైగా రైతులు ఒక పంచాయతీలో నష్టపోయారని మండలంలో చూస్తే ఇంకా ఎంతమంది నష్టపోయి ఉంటారని వందల కోట్లు కొల్లగొడుతున్న కంపెనీలకి మద్దతిస్తున్న అధికార ప్రతిపక్షానికి రాబోయే ఎలక్షన్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్ , బిఎస్పీ మండల నాయకులు వేల్పుల బాబురావు రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు ను వినియోగించుకోండి ...

## విద్యుత్ వినియోగదారుల ఫోరం ఛైర్మన్ N.V వేణుగోపాల చారి ..



క్రాంతి దినపత్రిక // నూగురు వెంకటాపురం ( మార్చి 2 ) : ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం, ఫిర్యాదుల స్వీకరణ కొరకై వెంకటాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం ఛైర్మన్ N.V వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, నూతన సర్వీసులు మంజూరు, కేటగిరీల మార్పు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరించబడతాయని తెలిపారు. కావున వాజేడు వెంకటాపురం మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.


# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

రాయపర్తి, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): మండలం లోని లుంబా తండా లో స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గుడుంబా తయారీ చేస్తున్న భూక్యా వినోద భర్త బాలు, 5 లీటర్లు గుడుంబా 5 కేజీ బెల్లం, 2 కేజీ పట్టిక సీజ్ చేసి కేసు నమోద చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై కొంగ శ్రవణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఎల్లయ్య, పోలీసులు సంపత్, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ నియోజకవర్గంలో వివాహ వేడుకలు

## హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్, 02 మార్చి : మేడ్చల్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఘట్కేసర్ మున్సిపాలిటీ: ఈరోజు ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఘనపురం గ్రామం మాజీ సర్పంచ్ అర్జున్ గారి కుమారుని వివాహం అవుషాపూర్ పి పి ఆర్ కన్వెన్షన్ హాల్ నుండి ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు మేడ్చల్ నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు.

తూంకుంట మున్సిపాలిటీ: తూంకుంట మున్సిపాలిటీలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ గౌడ్ గారి కుమార్తె వర్ష వివాహం భారత్ కుమార్ గౌడ్ తో ఎస్ ఎస్ ఆర్ వేద కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు భారీగా జన సమూహం పాల్గొని, అందరూ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పోచారం: మేడ్చల్ నియోజకవర్గంలో పోచారం మున్సిపాలిటీలో రెగు మల్లేష్ గారి కనిష్ఠ పుత్రిక దీపిక వివాహం రాంపల్లి పూలపల్లి బాలయ్య గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ వివాహం సంబరాల మధ్య సజీవంగా జరుపుకుంటూ, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

మేడ్చల్ మండల: మేడ్చల్ మండలంలోని దబిల్పూర్ గ్రామం వాసులు గంగాధరి రమేష్ ముదిరాజ్ గారి కనిష్ట పుత్రిక వైష్ణవి వివాహం ప్రభాకర్ ముదిరాజ్ తో ఎల్లంపేట్ సోను ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. వివాహం సందర్భంగా, స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్ మున్సిపాలిటీ: మేడ్చల్ మున్సిపాలిటీలో నాచారం పెంటయ్య యాదవ్ గారి కనిష్ట పుత్రిక కావ్య వివాహం పవన్ యాదవ్ తో ఎస్ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. వివాహ వేడుకలో వివిధ నాయకులు పాల్గొని, వారి శుభాకాంక్షలు తెలిపారు.

ఉప్పల్ స్వరూప నగర్: ఉప్పల్ స్వరూప నగర్ కాలనీలో ఆంజనేయులు గౌడ్ గారి కనిష్ట పుత్రిక కావ్య వివాహం అరవింద్ కుమార్ గౌడ్ తో పీర్జాదిగూడ పలన్ని కన్వెన్షన్ హాల్ నుండి ఘనంగా నిర్వహించారు.

ఈ వివాహ వేడుకలకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ గారు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా RTA మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి గారు, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ కుమార్ గౌడ్, తదితర నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు స్థానికులను ఆనందపరిచాయి మరియు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అల్లం బాలకిషోర్ రెడ్డి కానుకను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

గీసుకొండ, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): గీసుకొండ మండలంలోని చంద్రయ్య పల్లె గ్రామ వాస్తవ్యులు, నాగార్జున ట్రేడర్స్ యజమాని, మాజీ సర్పంచ్ శ్రీమతి ఉగ్గె రమాదేవి-రవీందర్ దంపతుల కనిష్ఠ పుత్రిక వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అల్లం బాలకిషోర్ రెడ్డి కానుకను అందజేసిన మనుగొండ మాజీ సర్పంచ్ చాపర్తి కనకయ్య, ఊకల్ సొసైటీ డైరెక్టర్ మేకల రాజ్ కుమార్, డా. మెరుగు సుధాకర్, కందికొండ రాజ్ కుమార్, మత్రి చిన్న ఎల్లయ్య, ఏంబాడి పరమేష్, కాయితా అశోక్, బాధ చంద్రశేఖర్, చాపర్తి రమేష్, ఏంబాడీ మల్లేష్, తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

పరకాల, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): పరకాల పరిధిలో జరిగిన వివిధ వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ %మీూా ణతీ%. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో నడికూడా మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ నడికూడా మండల మాజీ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి,దండు సురేష్, హరికృష్ణ, రమేష్, బాణాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



ఖమ్మం, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు మాట్లాడుతూ,ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి, ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

# శ్రీపాదరావు మాజీ స్పీకర్ జయంతి వేడుకలు



మహబూబాబాద్, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు, మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి,జిల్లా అధికారులు డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఫిషరీస్ వీరన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ రెడ్డి, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు మండలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

# ప్రమాదమా? అనుమానాస్పద ఘటనా?



మోత్కూర్ 2మార్చ్ ( క్రాంతి న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం తొర్రూరు-వలిగొండ ప్రధాన రహదారిలో పాటిమట్ల స్టేజి, కంచనపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని డెడ్‌బాడీ కనిపించడం కలకలం రేపుతోంది. స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు.మృతదేహం పడిన తీరును గమనించిన స్థానికులు, గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే మరికొందరు ఈ ఘటన అనుమానాస్పదంగా ఉందని, అభిప్రాయపడుతున్నారు. మృతుడు యూపీ రాష్ట్రానికి చెందిన కార్మికుడై ఉండొచ్చని అంటున్నారు.మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, పూర్తి వివరాలను తెలుసుకునే పనిలో ఉన్నారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం త్వరలో వెల్లడి కానుంది. పోలీసుల దర్యాప్తులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది

# టీ తాగుదామని రైలు దిగి.. 20 ఏళ్లు వెట్టిచాకిరీ..

## జీవితాన్ని తలకిందులు చేసిన ట్రైన్ జర్నీ..!



మనందరం ప్రయాణాలు చేస్తుంటాం. బస్సులు, రైళ్లు, విమానాలు.. ఇలా ఎవరికి ఏది వీలయితే అలా.. ఏది సౌకర్యంగా ఉంటే అందులో.. కానీ ఓ ప్రయాణం మన జీవితాన్ని తలకిందులు చేస్తుందని.. ఓ కప్పు టీ మన కుటుంబాన్ని మనకు దూరం చేస్తుందని అనుకోగలమా.. రైలు ప్రయాణం చేస్తూ ఛాయ్ కోసం ట్రైన్ దిగడం ఓ వ్యక్తి జీవితాన్ని మార్చివేసింది. 20 ఏళ్లు అతన్ని వెట్టిచాకిరీ బానిసగా చేసింది. చివరకు దేవుడు కరుణించి 20 ఏళ్ల తర్వాత ఆ బానిసత్వం నుంచి విముక్తి దొరికినా.. తన వాళు జాడ లేక, ఎవరైనా తన కోసం రాకపోతారా అనుకుంటూ ఎదురు చూడాల్సిన పరిస్థితికి తెచ్చింది.

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన అప్పారావు .. సుమారుగా 20 ఏళ్ల కిందట పుదుచ్చేరికి రైలులో బయల్దేరి వెళ్తున్నాడు. బంధువులతో కలిసి పుదుచ్చేరి వెళ్తున్న ఆయనకు ఓ రైల్వే స్టేషన్‌లో టీ తాగాలని అనిపించింది. దీంతో టీ తాగేందుకు రైలు నుంచి కిందకు దిగాడు. అయితే అదే ఆయన జీవితాన్ని తలకిందులు చేసింది. 20 ఏళ్ల పాటు వెట్టిచాకిరి చేసేలా చేసింది. టీ స్టాల్ వద్ద టీ తాగిన అప్పారావు.. తిరిగి రైలెక్కడానికి వెనక్కి వచ్చాడు. కానీ అక్కడ చూస్తే రైలు కనిపించలేదు. దీంతో అప్పారావు భయపడిపోయాడు. అక్కడున్న వారిని అడిగితే రైలు వెళ్లిపోయిందని చెప్పారు. దీంతో అప్పారావుకు దిక్కుతోచలేదు. మరో రైలులో వెళ్లిపోదామనుకుంటే జేబులో చిల్లి గవ్వ లేదు.

దీంతో ఎటు వెళ్లాలో తెలియక, ఏం చేయాలో పాలుపోక అప్పారావు అక్కడే ఉండిపోయాడు. తినడానికి తిండి లేదు, ఏదైనా కొందామంటే చేతిలో డబ్బుల్లేవు. ఏదైనా పనిచేసి నాలుగు రూపాయలు వెనక్కి వేసుకుని ఇంటికి పోదామని అప్పారావు నిర్ణయించుకున్నాడు. అయితే ఇదే తన కొంప ముంచింది. తమిళనాడులోని శివగంగ జిల్లా కదంబంకుళం ప్రాంతంలో ఓ వ్యక్తి వద్ద గొర్రెల కాపరిగా చేరాడు అప్పారావు. జీతం ఇస్తానంటూ అప్పారావును పనిలో పెట్టుకున్న సదరు యజమాని.. కూలీ డబ్బులు ఇవ్వకుండా బలవంతంగా తన వద్దే ఉంచుకున్నాడు. అప్పారావు బయటకు వెళ్లకుండా కట్టడి చేశాడు. అలా 20 ఏళ్ల పాటు జీతం కూడా చెల్లించకుండా అప్పారావుతో

### వెట్టి చాకిరీ చేయించుకున్నాడు.

అయితే దేవుడి దయతో ఇటీవలే అప్పారావుకు ఆ వెట్టిచాకిరీ నుంచి విముక్తి లభించింది. తమిళనాడు కార్మిక శాఖ అధికారులు ఇటీవల కదంబకళం ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అప్పారావు వారికి కనిపించారు. అప్పారావుతో మాట్లాడి వివరాలు సేకరించారు. అయితే అప్పారావు తనది పార్వతీపురం మండలం జమ్మవలస అని అధికారులకు తెలియజేశాడు. దీంతో తమిళనాడు కార్మిక శాఖ అధికారులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించారు. అప్పారావు ఫోటో పంపించి వివరాలు తెలియజేశారు. వెంటనే కలెక్టర్ శ్యాం ప్రసాద్ పోలీసులకు వివరాలు తెలియజేసి.. అప్పారావు కుటుంబం గురించి తెలుసుకోవాలని ఆదేశించారు.

అయితే పోలీసుల ఆచూకీలో ఎలాంటి వివరాలు తెలియలేదు. జమ్మవలస గ్రామంలో పోలీసులు దర్యాప్తు జరపగా.. అలాంటి వారు తమకు తెలియదని ఆ ఊరి జనం చెప్పినట్లు తెలిసింది. దీంతో జిల్లాలోని మిగతా గ్రామాల్లో పోలీసులు అప్పారావు కుటుంబం ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ మేరకు ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. ప్రస్తుతం అప్పారావును మధురైలోని ఓ వసతి గృహంలో అధికారులు ఉంచారు. అయితే చాలా ఏళ్లపాటు అప్పారావు ఒంటరిగా ఉండడం, ఎవరితోనూ మాట్లాడకపోవటంతో.. ఆయన మాటలు అస్పష్టంగా ఉన్నట్లు తెలిసింది. అలాగే అప్పారావు గతాన్ని మరిచిపోయాడా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# పేదలకు మేలు చేస్తే.. పాముకు పాలుపోసినట్టా..

## చంద్రబాబుకు భూమన కౌంటర్లు




వైసీపీ శ్రేణులకు సాయం చేస్తే పాముకు పాలుపోసినట్టేనన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలకు వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి కౌంటరిచ్చారు. చంద్రబాబు అలా మాట్లాడడం సిగ్గు చేటని భూమన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఓ ఒక్క హామీ అమలు చేయని వ్యక్తి చంద్రబాబని మండిపడ్డారు. రెండున్నర లక్షల కోట్లు పేదలుకు పంచిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని.. పేదలకు మంచి చేశాడు కనుకే జగన్‌కు 40శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అయినప్పటికీ ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. వైసీపీ పట్ల ప్రజల్లో సానుభూతి వ్యక్తం అవుతోందన్న భూమన..టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# ఏపీలోని మహిళలకు ఉమెన్స్ డేకు స్పెషల్ గిఫ్ట్..

### రెడీగా ఉండండి, కీలక ప్రకటన

### ఏపీలో మహిళలకు ఉమెన్స్ డే స్పెషల్ గిఫ్ట్

### వారం రోజుల పాటూ ప్రత్యేక కార్యక్రమం కూడా

### అదనపు ఫీచర్లతో సిద్ధం చేస్తున్న ఏపీ ప్రభుత్వం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉమెన్స్ డే (అంతర్జాతీయ మహిళా దినోత్సవం) సందర్భంగా మహిళల కోసం స్పెషల్ గిఫ్ట్‌ను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం 'ఉమెన్ సేఫ్టీ' యాప్‌ను సిద్ధం చేస్తోంది. ఈ యాప్‌లో అదనపు భద్రతా ఫీచర్లను అందుబాటులోకి తీసుకొస్తోంది.. అలాగే ప్రత్యేకంగా మహిళా పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఈ మేరకు డీజీపీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు మహిళా సాధికారత వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారిక వారోత్సవం నిర్వహిస్తూ.. హెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 1098పై విస్తృత అవగాహన పెంచనున్నారు. ఈ వారోత్సవంలో భాగంగా పోలీసు వ్యవస్థపై అవగాహన, చర్చా వేదికలు, మహిళల భద్రతపై వీడియో ప్రదర్శన, పెయింటింగ్స్, మెడికల్ క్యాంపులు, స్వీయ రక్షణ, వ్యాసరచన పోటీలు, రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ప్రతి జిల్లాలో బృందాలను పెట్టి నిఘా పెంచడంతో పాటుగా పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్లాన్ చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. పోలీసింగ్‌లో భాగంగా డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలి అంటున్నారు. సోషల్ మీడియాలో మహిళలను దూషించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్రంలో మహిళల రక్షణం కోసం ప్రత్యేకంగా పోలీసు కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

### గత ప్రభుత్వం దిశ పేరుతో డ్రామాలు

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అసలు లేని 'దిశ' చట్టం పేరుతో నాటకాలాడారని మండిపడ్డారు మాజీ మంత్రి పీతల సుజాత. గత ప్రభుత్వం ఆడబిడ్డల రక్షణకు చర్యలేమీ తీసుకోలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2025-26 బడ్జెట్‌ను మహిళాపద్దుగా వ్యాఖ్యానించారు.. మహిళా శిశు సంక్షేమానికి రూ. 4,332 కోట్లు కేటాయించడం శుభపరిణామం అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసింది అన్నారు.

# ఎమ్మెల్సీ ఓట్లు ఎలా లెక్కిస్తారో తెలుసా?..

### - ప్రాధాన్యతకు అంత ప్రియారిటీ ఏంటీ?..

### - ఎలిమినేషన్ ఎలా?


తెలుగు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27వ తేదీన చెరో మూడు చొప్పున మొత్తం ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కాగా.. ఈ ఎన్నికలకు మార్చి 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. అయితే.. ఈ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే ప్రక్రియే కాదు.. ఆ ఓట్ల లెక్కింపు విధానం కూడా మిగతా వాటికి భిన్నంగా ఉంటుంది. ఓటు వేసేటప్పుడు మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత అంటూ వరుస క్రమంలో ఎంత మందికైనా ఓటు వేసే వెసులుబాటు ఈ ఎమ్మెల్సీ స్థానాలకు ఉండగా.. ఆ ప్రాధాన్యతలే అభ్యర్థులను విజేతలుగా నిలబెట్టనున్నాయి. అసలు ఈ ప్రాధాన్యత ఓటుకు అంత ప్రియారిటీ ఏంటీ? మొదటి ప్రాధాన్యత ఓటుకు.. మిగతా ప్రాధాన్యత ఓట్లకు తేడా ఏంటీ? అసలు ఈ ఓట్లను ఎలా లెక్కిస్తారు..? ఇందులో ఎలిమినేషన్ ప్రక్రియ ఎప్పుడొస్తోంది.. ఎలా ఎలిమినేట్ చేస్తారన్న ముఖ్యమైన విషయాల గురించి సవివరంగా తెలుసుకుందాం..!

అయితే.. సాధారణ ఎన్నికల్లో అయితే.. ఈవీఎం మెషీన్లలో బటన్ నొక్కగానే మనం ఎవరికి ఓటు వేశామన్నది అందులో నిక్షిప్తమవుతుంది. అయితే.. ఇక్కడ ప్రాధాన్యతా క్రమంలో ఓట్లు వేస్తాం కాబట్టి.. కౌంటింగ్ ప్రక్రియ కాస్త వేరేగా ఉంటుంది. అయితే.. ఈ ఓటు వేసే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. ప్రాధాన్యత క్రమంలో ఓట్లు వేసేటప్పుడు నెంబర్లు మాత్రమే వేయాలి. అవి కూడా.. మధ్యలో అంకెలు మిస్సవకుండా వరుస క్రమంలో వచ్చేలా ప్రాధాన్యత ఓట్లు వేయాల్సి ఉంటుంది. 1, 3 వేసి 2 మర్చిపోయినా.. 1,2, 4 వేసి 3 నెంబర్ వేయకపోయినా.. నెంబర్లు వేయకుండా రైట్ మార్కులు పెట్టినా.. ఇలా ఏ చిన్న తప్పు చేసినా.. మీ విలువైన ఓటు చెల్లకుండా పోతుంది.

అయితే.. కౌంటింగ్ ప్రక్రియలో ముందుగా.. పోలైన ఓట్లన్నింటిని పరిశీలించి.. చెల్లకుండా పోయిన ఓట్లను పక్కన పెట్టేసి.. కేవలం చెల్లుబాటు అయిన ఓట్లను మాత్రమే లెక్కలోకి తీసుకుంది. అలా.. చెల్లుబాటు అయిన మొత్తం ఓట్ల సంఖ్యలో సగానికంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా.. ఆ అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు. ఉదాహరణకు.. మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లు 1000 అనుకుంటే.. అందులో 501 ఓట్లు వచ్చిన అభ్యర్థే విజేత అన్నమాట.

అయితే.. ఈ ఎమ్మెల్సీ ఓట్లను ప్రాధాన్యత క్రమంలో లెక్కిస్తుంటారు. ముందుగా మొదటి ప్రాధాన్యతా ఓట్లన్నింటినీ లెక్కిస్తారు. ఈ మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఏ అభ్యర్థికైనా విజయానికి కావాల్సిన ఓట్ల సంఖ్య వచ్చిందా అని చూస్తారు. ఒకవేళ వస్తే.. అతన్నే విజేతగా ప్రకటిస్తారు. రానిపక్షంలో.. అసలు ప్రక్రియ మొదలవుతుంది. ఇక్కడే ప్రాధాన్యతకు ఉన్న ప్రియారిటీకి పని పడుతుంది.

మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థి గెలుపు మార్క్ చేరుకోకపోతే.. అప్పుడు ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంభిస్తారు. అభ్యర్థుల్లో ఎవరికో ఒకరికి విజయానికి కావాల్సిన ఓట్ల సంఖ్య వచ్చేవరకు ఈ ఎలిమినేషన్ ప్రక్రియను కొనసాగిస్తుంటారు. ఈ క్రమంలో.. మొదటి ప్రాధాన్యత ఓట్ల సంఖ్యను బట్టి ఆరోహణ క్రమంలో జాబితాను సిద్ధం చేస్తారు. ఈ జాబితాలో అతి తక్కువ ఓట్లు వచ్చిన (అన్ని ప్రాధాన్యత ఓట్లు లెక్కించినా గెలుపు మార్కు చేరుకోలేనంత తక్కువ ఓట్లతో చివరి స్థానాల్లో ఉన్న) అభ్యర్థులను గుర్తించి వరుసగా ఎలిమినేట్ చేస్తారు.



ఇక.. ఉప్పుడు లిస్టులో మిగిలిన రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు జమ చేస్తారు. ఇలా కింద నుంచి పై వరకు ఇదే తరహాలో లెక్కించి.. ఈ ఓట్లను వారికి కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ వస్తుంటారు. ఒకవేళ రెండో ప్రాధాన్యత ఓట్లలో విజయానికి కావాల్సిన సంఖ్య వస్తే.. ఆ అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు. ఒకవేళ రెండో ప్రాధాన్యత ఓట్లను కలిపినా గెలుపు మార్కును ఏ అభ్యర్థి చేరుకోకపోతే అప్పుడు మూడో ప్రాధాన్యత ఓట్లను ప్రియారిటీగా చూస్తారు. ఇలా.. జాబితాలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరో ఒకరు గెలుపు మార్కును చేరుకునే వరకు ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. అందుకే.. ప్రాధాన్యత ఓట్లకు అంత ప్రియారిటీ ఉంటుంది.

గతంలో జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాలా సందర్భాల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితాలు తేలకపోవటంతో.. రెండో ప్రాధాన్యత ఓట్ల ద్వారానే విజేతను ప్రకటించారు. కొన్ని ఎన్నికల్లో అయితే.. మూడు ప్రాధాన్యత ఓట్లు కూడా విజేతను నిర్ణయించటం గమనార్హం.

# దర్శనం టికెట్ ఉంటేనే గదుల కేటాయింపు

## వీఐపీలకు నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చిన టీటీడీ



హైదరాబాద్ : తిరుమలలో వీఐపీలకు గదుల కేటాయింపులో టీటీడీ నూతన విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దర్శన టికెట్ వీఐపీ భక్తులకు మాత్రమే వసతి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నది. మొత్తం 7,500 గదులు ఉండగా, సీఆర్వో పరిధిలో 3,500 గదులను కరెంట్ ఆధార్ సామాన్య భక్తులకు కేటాయిస్తారు. అడ్వాన్స్ 1,580గదులు, దాతలకు 400 గదులను టీటీడీ కేటాయిస్తుంది. మరో 450 గదులను అరైవల్ మిగిలిన గదులను కరెంట్ బుకింగ్ వీఐపీలకు జారీ చేస్తున్నది. ఈ గదులను పద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ, టీబీ కౌంటర్లలో పొందాల్సి ఉంటుంది. ఇందుకు ఆధార్ దర్శన టికెట్ తప్పనిసరి చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది.

### నిరుడు గదులు కేటాయింపు..

నిరుడు వీఐపీ గదులను ఆధార్ దళారులు పెద్దఎత్తున తీసుకుని వారి ఆధీనంలో ఉంచుకునేవారు. వాటిని 48 గంటల వరకు వాటిని వినియోగించే వీలుండటంతో ఇద్దరు, ముగ్గురు భక్తులకు ఇచ్చేవారు. ప్రస్తుతం దర్శన టికెట్ వసతి కల్పిస్తుండటంతో దర్శనానంతరం ఖాళీ చేస్తున్నారు. దీంతో వాటిని మరో అరగంటలోపే ఇతరులకు కేటాయించే అవకాశం ఉంటుంది.

## రమణ గట్టులో భూకబ్జా ఆరోపణలపై యువజన కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం


**ఇంచు భూమి నీ ఆక్రమించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్. జిల్లా మంత్రులను బదనం చెసేందుకు తప్పడు ప్రచారం. దొంగే దొంగ అన్నట్లు, మతి భ్రమించి మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ నేతలు.**



ఖమ్మం, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): ఖమ్మం రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రమణ గుట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు 57 డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ముస్తఫా మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ నేతలకు సవాల్ చేశారు. కొద్దీ మంది అరాచక శక్తులు తమ పై పని కట్టుకోని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరాధారణ ఆరోపణలు చేసే వారు మేము,ఇంచు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమవుతామని సవాల్ విసిరారు.జిల్లా మంత్రులను బదనం చేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.దొంగే దొంగ అన్నట్టు మతి భ్రమించి బిఆర్ఎస్ నేత చేస్తున్నా ప్రచారమే దీనికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. గత బి.ఆర్.ఎస్ పాలనలో రమణగుట్టను తారా స్థాయిలో కబ్జాలు చేసి నిరుపేద ప్రజలను బెదరిస్తూ,భయభ్రాంతులకు గురిచేసి ,కబ్జాలు అక్రమాలకు తెరలేపి కటకటాల పాలైన సంగతి నగర ప్రజలకు తెలుసు అన్నారు.కాంగ్రెస్ పై తమపై తప్పుడు ప్రచారం చేస్తూ అభియోగాలు మోపితే రానున్న రోజులలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హితవు పలికారు.

# నాడు నీళ్ళు రానే రావన్నారు..

## ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీళ్లు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే రామచంద్రనాయక్



కొరివి, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): అధికారుల పనితీరుపై తీవ్రంగా ఆగ్రహించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.కదిలిపోయిన అధికారా యంత్రాంగం, రావన్న ఎస్సారెస్పీ జలాలు పరుగులు పెడుతూ తరలివచ్చాయి నేడు. అధికారపక్షంలో ఉన్న ఆయన ఎప్పుడూ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలపక్షమే.అవసరమైతే ఆయనే అధికారులకు ప్రశ్న అవుతారు. ప్రజలకు మాత్రం ఖచ్చితమైన సమాధానం అవుతారంటున్న కాంగ్రెస్ నాయకులు..అపర భగీరథుడిలా నీటిని సాదించి తెచ్చిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్ తదితరులు.. డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాల రైతులు అభినందనలు తెలిపారు

## ఖమ్మం అజీజ్ గల్లి లో నాగ్రీక్ వికాస్ కేంద్రం ను ప్రారంభించిన తుమ్మల





ఖమ్మం, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగ్రీక్ వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న,జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ఈ కేంద్రం లో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ, జమాఅతె ఇస్లామీ హింద్ ప్రారంభించిన నాగ్రీక్ వికాస కేంద్రం చాలా గొప్ప కార్యక్రమం, దీనివల్ల చాలామంది పేద ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాపె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్,రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్.పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.

## ఘనంగా శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు



మహబూబాబాద్, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## నర్సయ్య కుటుంబానికి అండగా వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్



రాయపర్తి, 02 మార్చి (క్రాంతిన్యూస్ ): మండలం లోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మంత్రించు నర్సయ్య ఇటీవల మరణించాడు.ఈ సందర్భంగా నర్సయ్య సతీమణి అయిలమ్మ ని పరామర్శించి, వారికి బాసటగా వివేకానంద చారిట్రబుల్ ట్రస్టఆధ్వర్యంలో (25 )కిలోల బియ్యంతో పాటుగా సరిపడినంత నిత్యావసరాలను అందించడమైనది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మడిపెద్ది నాగార్జున్, వైస్ చైర్మన్ బండి రాజు, సభ్యులు గజవెల్లి నాగరాజు, మడిపెద్ది నరేష్ తో పాటుగా గ్రామస్తులు ఎదునూరి యాదమ్మ, చొప్పరి గణేష్ లు

## సింగరేణి లోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని

## సి ఎం డి ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఐ ఎన్ టి యు సి జనక్ ప్రసాద్

రామగుండం,02 మార్చి (క్రాంతిన్యూస్ ): సింగరేణి లోని అనేక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి సీ ఎండీ బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి కోరిన తెలంగాణ రాష్ట్ర



కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

హైదరాబాద్ లోని సింగరేణి భవన్ యందు సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ ను రామగుండం శాసన సభ్యులు రాజ్ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ తో కలిసి సింగరేణి లో ఉన్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఈ కార్యక్రమంలో వారితో పాటు యూనియన్ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

సీఎండీ దృష్టి కి తీసుకువచ్చిన ప్రధాన సమస్యలు .

1. సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల కోసం 250 గజాల భూమి కేటాయింపు మరియు 30 లక్షల వడ్డీ లేని హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ (హెచ్ బిఏ) ప్రయోజనం కల్పించాలని .
2. కోల్ ఇండియా ఉద్యోగుల మరియు సింగరేణి లోని అధికారుల వలె పెర్క్స్ పై కట్టిన ఆదాయపన్ను యాజమాన్యమే చెల్లించాలని.
3. మారుపేర్ల మార్పు %ఢ% విజిలెన్స్ సమస్యల ను వెంటనే పరిష్కరించాలని.
4. ఆర్ జి, ఎస్ ఆర్ పి, కేజీఎమ్ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి లేదా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా హెల్త్ కార్డులను అందించాలని .
5. మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు చేయాలని .
6. అన్ని ఏరియాలలో శిశు సంరక్షణ కేంద్రాలు ( క్రేచ్) ఏర్పాటు చేయాలని.
7. అన్ని గనుల్లో విశ్రాంతి షెల్టర్లు ఏర్పాటు చేసి, కార్మికుల సామాన్లను భద్రంగా ఉంచుకునేందుకు లాకర్లు కలిగిన అల్మారీలను అందించాలి.
8. అనేక ఉద్యోగ డీజినషన్లు మార్చాలని సెక్యూరిటీ గార్డ్ ? సెక్యూరిటీ కానిస్టేబుల్ , స్టాఫ్ నర్స్ ? జూనియర్ నర్సింగ్ ఆఫీసర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ , ల్యాబ్ టెక్నీషియన్ ? జూనియర్ ల్యాబ్ టెక్నీషియన్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ , ఫిట్టర్/ఎలక్ట్రీషియన్ ? జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్/ఎలక్ట్రీషియన్), సీనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్/ఎలక్ట్రీషియన్), జనరల్ మజ్దూర్ ? జనరల్ అసిస్టెంట్, బదిలీ వర్కర్ ? జనరల్ అసిస్టెంట్ (ట్రైనీ) (సిల్ నిబంధనలకు అనుగుణంగా), శాంప్లింగ్ మజ్దూర్ ? ల్యాబ్ అసిస్టెంట్ గా మార్చాలని.
9. వివిధ డిస్టేషన్ల ప్రమోషన్ పాలసీ మరియు క్యాడర్ స్కీం మార్చాలని సర్వే స్టాఫ్, కెమిస్టులు (క్వాలిటీ కంట్రోల్ విభాగం), అటవీ విభాగం ఉద్యోగులు, పారా మెడికల్ స్టాఫ్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్లు (పి ఓ ఏ ఎస్), మెల్టర్స్ (వర్క్ షాప్), క్లర్క్స్ (2019 మార్గదర్శకాల ప్రకారం పదోన్నతులు), ఎస్ %ఢ% పి సి స్టాఫ్ కోసం పూర్తి స్థాయి క్యాడర్ స్కీమ్ %ఢ% పదోన్నతుల విధానాన్ని పునర్నిర్మించాలని .
10. డిస్మిస్ అయిన ఉద్యోగుల కు కంపెనీ అవసరాల దృష్ట్యా మరో అవకాశం కల్పించాలని.
11. ఎన్-1 విధానం రద్దు చేయాలని.
12. కార్పొరేట్ మెడికల్ బోర్డు వద్ద మెడికల్ అన్ఫిట్ కానీ ఉద్యోగులకు మరో సారి మెడికల్ బోర్డు కి హాజరయ్యే అవకాశం కల్పించాలని.
13. సింగరేణి వ్యాపంగా ఉన్న అన్ని ఖాళీలను వెంటనే ఇంటర్నల్ అభ్యర్తులచే భర్తీ చేయాలని కోరారు.

సింగరేణి సిఎండీ సానుకూలంగా స్పందించారని ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి... దొడ్డి కిష్టయ్య..



చిట్యాల ,02 మార్చి(క్రాంతిన్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుల్లపల్లి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల అరుణ లింగారెడ్డి కుమారుడు దిలీప్ రెడ్డి వెడ్స్ కీర్తన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులనునిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ మొగుల్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మందసాంబయ్య మాజీ సర్పంచ్ కల్లేపల్లి ప్రభాకర్ దొడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలను విస్తృతంగా నిర్వహిద్దాం**


**పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మార్త రాద**



రామగుండం,02 మార్చి(క్రాంతిన్యూస్ ):మార్చి ఒకటి నుండి 8 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దంపేట గ్రామంలో కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ మార్త రాధ మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వాతంత్ర ఉత్సవాలు జరుపుకుంటున్న భారతదేశంలో స్త్రీలకు ఎక్కడ రక్షణ లేకుండా పోయింది అన్నారు 114వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభల సందర్భంగా మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు వరకట్నం వేధింపులు అత్యాచారాలు పనిస్థలాల్లో వేధింపులు వివక్షత స్త్రీ పురుషుల సమానత్వానికై పోరాడవలసిన అవసరం ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అణచి వేసే ధోరణి కొనసాగిస్తున్నారు కనీసం రక్షణ కల్పించే పరిస్థితి లేదు మణిపూర్ లో గాని యూపీలో గాని ఏ వృత్తిలో ఉన్న లైంగిక వేధింపులు సామూహిక అత్యాచారాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి కార్పొరేట్ కంపెనీలు అమ్మాయిలను వ్యాపార వస్తువుగా చూస్తున్నారు తప్ప మనిషికి ఇచ్చే విలువ ఇవ్వడం లేదన్నారు మతతత్వ బిజెపి పార్టీ మహిళకు కనీస గుర్తింపు ఇవ్వలేక పోతుందన్నారు

బేటి బచావో బేటి పడావో అని చెప్పిన ఎక్కడ కూడా స్త్రీల పట్ల బీజేపీకి గౌరవమైన ఆలోచనలు లేవని అన్నారు మోడీ విధానాలపైన. ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మంద సతక్క లగిసేటి సత్యక్క ఉడుత సుగుణ పొన్నగంటి సునీత తాడిచర్ల రాజక్క గుండ మల్లేశ్వరి నాంపల్లి పోచమ్మ తదితరులు పాల్గొన్నారు

## చియా సీడ్స్‌ని ఇలా తింటే బరువు తగ్గుతారా ?



హెల్త్ న్యూస్,02 మార్చి(క్రాంతిన్యూస్ ): యా విత్తనాల్లో ఫైబర్, ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది జీవక్రియను వేగవంతం చేయడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఇది అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువును సులభంగా తగ్గించడంలో సహాయపడుతుంది.

చియా విత్తనాలను కొన్ని ప్రత్యేకమైన వస్తువులతో కలిపి తింటే, వాటి ప్రభావం మరింత పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మీరు కూడా ఎక్కువ శారీరక శ్రమ లేకుండా బరువు తగ్గాలనుకుంటే, ఫిట్‌గా ఉండాలనుకుంటే చియా విత్తనాలను మీ ఆహారంలో సరైన రీతిలో చేర్చుకోండి.

మీరు ఆరోగ్యకరమైన స్నాక్ తినాలనుకుంటే, చియా విత్తనాలను పెరుగులో కలిపి తినండి. ఇది చాలా రుచికరమైన, ఆరోగ్యకరమైన ఎంపిక. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి కడుపును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. చియా గింజలు ఫైబర్‌తో సమృద్ధిగా ఉంటాయి. అవి కడుపు నిండుగా ఉంచుతాయి. జీవక్రియను పెంచుతాయి. మీరు చియా విత్తనాలను పెరుగుతో అల్పాహారంగా లేదా సాయంత్రం స్నాక్‌గా తినవచ్చు.

మీరు ఆరోగ్యకరమైన అల్పాహారం కోసం చూస్తున్నట్లయితే, చియా విత్తనాలను యాడ్ చేసుకుని స్మూతీ తాగడం బెస్ట్. అరటిపండు, బెర్రీలు, ఓట్స్, గింజలు, పెరుగు లేదా పాలతో ఆరోగ్యకరమైన స్మూతీని తయారు చేసి, దానికి ఒక చెంచా చియా విత్తనాలను కలుపుకోండి. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, మిమ్మల్ని చాలా సేపు కడుపు నిండినట్లు చేస్తుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది.

చియా గింజలు, ఓట్స్ కలయిక బరువు తగ్గడానికి ఉత్తమమైనది. ఓట్స్‌లో ఫైబర్, ప్రోటీన్ ఉంటాయి. ఇవి కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. అయితే చియా విత్తనాలు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల శక్తి లభిస్తుంది. అదనపు కేలరీలు కూడా కరుగుతాయి. ఇందుకోసం ఒక కప్పు ఓట్స్‌ను రాత్రంతా నానబెట్టుకోవాలి. ఇందులో ఒక చెంచా చియా విత్తనాలను కూడా వేయాలి. ఉదయం అందులో పెరుగు, తేనె, కొన్ని పండ్లు కలిపి బ్రేక్‌ఫాస్ట్‌లో తినండి.

## టీవీ చూస్తూ అన్నం తింటున్నారా?

హెల్త్ న్యూస్,02 మార్చి(క్రాంతిన్యూస్ ): మనం చేసే కొన్ని తప్పుల కారణంగా తెలియకుండానే అధిక బరువు, అనారోగ్యానికి గురవుతున్నామని మీకు తెలుసా? ముఖ్యంగా భోజనాన్ని మానేయడం, ఎక్కువగా తినడం, సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల ధీర్ఘకాలికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీంతో పాటు రాత్రి పూట భోజనం సమయంలో చేసే తప్పులు వల్ల అనేక సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళ తీసుకునే ఆహారంలో ప్రొటీన్ తక్కువగా ఉంటే.. తొందరగా ఆకలి వేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బరువును పెంచే స్నాక్స్ వైపు మనసు మళ్లుతుందని వివరిస్తున్నారు. ఇంకా వైట్ బ్రెడ్, పాస్తా, తెల్ల అన్నం వంటి పిండి పదార్థాలను నిద్రకు ముందు తీసుకోకూడదని వెల్లడిస్తున్నారు. దీని వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు పెరగడంతో పాటు కొవ్వు పేరుకుపోతుందని వివరిస్తున్నారు.

రాత్రి సమయంలో వేపుళ్లు తినకూడదని సూచిస్తున్నారు. ఇందులో కేలరీలు ఎక్కువగా ఉంటాయని.. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయని చెబుతున్నారు. దీనికి బదులుగా రాత్రిళ్లు ఉడకబెట్టిన ఆహారం తీసుకోవడం ఉత్తమమని వెల్లడిస్తున్నారు. ఇంకా రాత్రిళ్లు తినకుండా పడుకోవడం వల్ల మరుసటి రోజు ఆకలితో ఎక్కువగా తినే అవకాశం ఉంటుందని అంటున్నారు. కాబట్టి పోషకాలు ఉన్న తేలికపాటి ఆహారం తినడం మంచిదని సలహా ఇస్తున్నారు.



రాత్రి సమయంలో వేపుళ్లు తినకూడదని సూచిస్తున్నారు. ఇందులో కేలరీలు ఎక్కువగా ఉంటాయని.. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయని చెబుతున్నారు. దీనికి బదులుగా రాత్రిళు ఉడకబెట్టిన ఆహారం తీసుకోవడం ఉత్తమమని వెల్లడిస్తున్నారు. ఇంకా రాత్రిళ్లు తినకుండా పడుకోవడం వల్ల మరుసటి రోజు ఆకలితో ఎక్కువగా తినే అవకాశం ఉంటుందని అంటున్నారు. కాబట్టి పోషకాలు ఉన్న తేలికపాటి ఆహాంం తినడం మంచిదని సలహా ఇస్తున్నారు.

మనలో చాలా మంది భోజనం చేసే సమయంలో టీవీ, ఫోన్ చూస్తూ తింటుంటారు. ఇలా టీవీ, ఫోన్?లు చూస్తూ ఆహారం తీసుకోవడం వల్ల తెలియకుండానే ఎక్కువ తినేస్తారని నిపుణులు అంటున్నారు. కాబట్టి అవి పక్కన పెట్టి కుటుంబంతో కలిసి భోజనం చేయాలని సలహా ఇస్తున్నారు. 2018లో Appetiteలో ప్రచురితమైన The effects of eating dinner in front of the television on food intake and meal duration' అనే అధ్యయనంలో ఈ విషయం తేలింది.

కొంతమంది అన్నం, చపాతీలు ఎక్కువ మోతాదులో కూర తక్కువ మోతాదులో తీసుకుంటుంటారు. కానీ అన్నం అర కప్పు తింటే కప్పు కూర తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయని చెబుతున్నారు. భోజనం చేసేందుు చిన్న గిన్నెలను, ప్లేట్లను ఉపయోగించాలని సలహా ఇస్తున్నారు. అలాగే ఆహారాన్ని ఆస్వాదిస్తూ తినాలని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల తక్కువ మోతాదులో ఆహారం తీసుకుంటారని వివరిస్తున్నారు. సోడా, టీ, చక్కెర ఉన్న పండ్ల రసాల వంటి వాటిల్లో కేలరీలు అధికంగా ఉంటాయని తెలిపారు. రాత్రి వేళల్లో వీటిని తీసుకుంటే బరువు పెరుగుతారని హెచ్చరిస్తున్నారు.

## కరక్కాయతో ఇన్ని లాభాలా..

హెల్త్ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ): ఆయుర్వేదంలో త్రిఫలాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయలను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. అయితే త్రిఫలాల్లో ఒకటైన కరక్కాయను నేరుగా తీసుకోవచ్చు. దీన్ని త్రిఫల చూర్ణంలో భాగం చేయాల్సిన పనిలేదు. కరక్కాయను పొడి చేసి నేరుగా తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు రకాల వ్యాధులను తగ్గించేందుకు కరక్కాయ ఎంతగానో పనిచేస్తుంది. కరక్కాయను ఏ విధంగా ఉపయోగిస్తే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి..



జీర్ణ వ్యవస్థకు..

కరక్కాయను తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కరక్కాయ జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కరక్కాయ సహజసిద్ధమైన డిటాక్సిఫైర్‌లా పనిచేస్తుంది. శరరీంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. దీని వల్ల అనేక రోగాల బారి నుంచి బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. కరక్కాయను తరచూ తీసుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు, క్రిములకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

వాపులు, నొప్పులు..

కరక్కాయలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ ఉన్నవారికి కరక్కాయ ఎంతగానో మేలు చేస్తుంది. ఆయా వ్యాధుల నుంచి బయట పడవచ్చు. కరక్కాయ మన శ్వాసకోశ వ్యవస్థకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. దీంతో ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. కరక్కాయ మన హృదయ సంబంధ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె కండరాలు బలంగా మారుతాయి. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

లివర్ ఆరోగ్యానికి..

కరక్కాయ లివర్ ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. లివర్ శుభ్రంగా మారేలా చేస్తుంది. దీన్ని తింటుంటే లివర్‌లోని వ్యర్థాల, టాక్సిన్లు బయటకుపోతాయి. ఫ్రీ ర్యాడికల్స్, టాక్సిన్ల వల్ల లివర్‌కు కలిగే నష్టం నివారించబడుతుంది. అలాగే చర్మాన్ని సంరక్షించే గుణాలు కూడా కరక్కాయలో ఉంటాయి. మొటిమలు, గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను కరక్కాయ తగ్గిస్తుంది. కరక్కాయలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా కరక్కాయతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. లేదా చిన్న ముక్కను నోట్లో వేసుకుని చప్పరిస్తూ రసం మింగవచ్చు. ఇలా కరక్కాయను తీసుకుంటే పైన తెలిపిన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## జలుబును నివారించి రోగనిరోధక శక్తిని పెంచే సూప్‌లు



హెల్త్ న్యూస్,02 మార్చి(క్రాంతిన్యూస్ ): ఈ కాలంలో సీజనల్ వ్యాధులలో జలుబు, దగ్గు వెంటనే పట్టుకుంటాయి. వీటిని ఎదుర్కోవడమే కాకుండా శరీరానికి బలాన్నిచ్చి, రోగ నిరోధక శక్తిని పెంచే సూప్‌లను గురించి తెలుసుకుందాం. జలుబు, ఇన్ఫెక్షన్, రోగనిరోధక శక్తి బలహీనతను నివారించడంలో ఈ సూప్‌లు సహాయపడతాయి.క్యారెట్ కొత్తిమీర సూప్ – క్యారెట్లు విటమిన్ ఎ యొక్క మంచి మూలం, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కొత్తిమీర దీనికి తాజా రుచిని ఇస్తుంది.పప్పు కూరగాయల సూప్ – పప్పుధాన్యాలలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. కూరగాయలతో కలిపిన ఈ సూప్ రోజంతా మీకు శక్తిని ఇస్తుంది.మొక్కజొన్న అల్లం సూప్ – మొక్కజొన్న కార్బోహైడ్రేట్లకు మంచి మూలం, అల్లం దానికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను జోడిస్తుంది.

నిమ్మకాయ లవంగ సూప్ – నిమ్మకాయ, లవంగాలతో తయారు చేయబడిన ఈ సూప్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి.

పాలకూర నిమ్మకాయ సూప్ – విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ సూప్ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

స్పైసీ టమాటో సూప్ – టమోటాలు, నల్ల మిరియాలు, జీలకర్ర మిశ్రమం, ఈ సూప్ చలి కాలంలో మేలు చేస్తుంది.

# కివిస్‌పై 44 పరుగులతో టీం ఇండియా గెలుపు



స్పోర్ట్స్ న్యూస్,02 మార్చి(క్రాంతిన్యూస్ ): ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 250 పరుగుల విజయలక్ష్యాన్ని చేధించడంలో కివిస్ వెనుక పడింది. కన్ విలియమ్సన్, మిచెల్ శాంత్నర్, విల్ యంగ్ మినహా మిగతా బ్యాటర్లెవరూ క్రీజ్‌లో నిలబడలేక పోయారు. 250 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్దేశిత 50 ఓవర్లలో మరో 27 బంతులు మిగిలి ఉండగానే 205 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో న్యూజిలాండ్‌పై టీం ఇండియా 44 పరుగుల తేడాతో విజయం సాధించి.. సెమీస్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. సెమీస్‌లో ఆస్ట్రేలియాతో టీం ఇండియా తల పడనున్నది.250 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కివిస్ ఓపెనర్లు విల్ యంగ్, రుచిన్ రవీంద్రల్లో రవీంద్రను ఆరు పరుగులకే హార్దిక్ పాండ్యా బౌలింగ్లో అక్సర్ పటేల్ క్యాచ్ పట్టి పెవిలియన్ బాట పట్టించాడు. అటుపై 49 పరుగుల వద్ద వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో విల్ యంగ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వన్ డౌన్ బ్యాటర్‌గా వచ్చిన కేన్ విలియమ్సన్ .. సహచర బ్యాటర్లు ఔటవుతున్నా నిలకడగా ఆడుతూ 81 పరుగులు చేశాడు. కానీ 41వ ఓవర్‌లో అక్షర్ పటేల్ వేసిన చివరి బంతిని కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి కేన్ విలియమ్సన్ ఔట్ కావడంతో కివిస్ ఆట కట్టించారు. డెరిల్ మిచైల్, టామ్ టాథమ్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ బ్రేస్ వెల్ ఎల్బీడబ్ల్యూ అయ్యారు. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు, కుల్దీప్ యాదవ్ రెండు, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ తీశారు.



తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసింది. టీం ఇండియా సారధి రోహిత్ శర్మ 15, విరాట్ కోహ్లి 11 పరుగులకే పెవిలియన్ బాట పట్టినా అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్‌లతో కలిసి శ్రేయాస్ అయ్యర్ జట్టు స్కోర్ పెంచేందుకు ప్రయత్నించాడు. శ్రేయాస్ అయ్యర్ 79 పరుగులు, అక్షర్ పటేల్ 42 పరుగులు, హార్దిక్ పాండ్యా 45 పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ ఐదు, క్యేల్ జామియాసన్, విల్ ఓ రూర్కే, మిచెల్ శాంత్నర్, రచిన్ రవీంద్ర చెరో వికెట్ తీశారు.

## కరుణ్ నాయర్ సూపర్ సెంచరీ..
## రంజీ ఛాంపియన్‌గా విదర్భ



స్పోర్ట్స్ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ): రంజీ ట్రోఫీ 2024-25 ఎడిషన్ ఛాంపియన్‌గా విదర్భ అవతరించింది. కేరళతో జరిగిన ఫైనల్ డ్రాగా ముగిసినప్పటికీ.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విదర్భ విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో అత్యంత కీలకమైన 37 పరుగుల ఆధిక్యం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ స్కోర్‌ను క్రాస్ చేయలేకపోవడంతో తొలి సారి రంజీ ఫైనల్‌కు చేరిన కేరళ రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

విదర్భ రంజీల్లో తమ మూడో టైటిల్‌ను సొంతం చేసుకుంది. విదర్భ 2017-18, 2018-19 ఎడిషన్లలో వరుసగా రంజీ ఛాంపియన్‌గా నిలిచింది. గత ఎడిషన్‌లోనూ ఫైనల్‌కు చేరిన విదర్భ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. గత సీజన్ ఫైనల్లో విదర్భ ముంబై చేతిలో ఓడింది.

మ్యాచ్ విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో విదర్భ రెండు ఇన్నింగ్స్‌లు బ్యాటింగ్ చేయగా.. కేరళ ఒకే ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 379 పరుగులకు ఆలౌటైంది.

యువ ఆటగాడు దనిశ్ మలేవార్ (153) సూపర్ సెంచరీతో కదంతొక్కగా.. స్టార్ ఆటగాడు కరుణ్ నాయర్ (86) సెంచరీకి చేరువలో రనౌటయ్యాడు. విదర్భ ఇన్నింగ్స్‌లో వీరిద్దరు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. 11వ నంబర్ ఆటగాడు నచికేత్ భూటే (32) మలేవార్, కరుణ్ నాయర్ తర్వాత టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

ధృవ్ షోరే (16), యశ్ ఠాకూర్ (25), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (23), అక్షయ్ కర్నేవార్ (12), హర్ష్ దూబే (12 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేయగా.. పార్థ్ రేఖడే (0), దర్శన్ నల్కండే (1), యశ్ రాథోడ్ (3) పూర్తిగా నిరాశపరిచారు. కేరళ బౌలర్లలో నిదీశ్, ఈడెన్ యాపిల్ తలో 3 వికెట్లు పడగొట్టగా.. బాసిల్ 2, జలజ్ సక్సేనా ఓ వికెట్ దక్కించుకున్నారు.

అనంతరం బరిలోకి దిగిన కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌటైంది. ఫలితంగా విదర్భ 37 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. కేరళ ఇన్నింగ్స్‌లో ఆదిత్య సర్వటే (79), సచిన్ బేబి (98) సత్తా చాటగా.. అహ్మద్ ఇమ్రాన్ (37), మహ్మద్ అజాహరుద్దీన్ (34), సల్మాన్ నిజర్ (21), జలజ్ సక్సేనా (28) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.

అక్షయ్ చంద్రన్ (14), రోహన్ కన్నుమ్మల్ (0), ఏడెన్ యాపిల్ టామ్ (10), నిధీశ్ (1) నిరాశపరిచారు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే, పార్థ్ రేఖడే, హర్ష్ దూబే తలో 3 వికెట్లు పడగొట్టగా.. యశ్ ఠాకూర్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.

సూపర్ సెంచరీతో మెరిసిన కరుణ్

37 పరుగుల లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 375 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ మిస్ అయిన కరుణ్ నాయర్ ఈ ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీతో (135) మెరిశాడు. కరుణ?కు ఈ రంజీ సీజన్‌లో ఇది నాలుగో సెంచరీ. ఓవరాల్‌గా ఈ దేశవాలీ సీజన్‌లో 9వది. ఈ సీజన్ విజయ్ హజారే ట్రోఫీలో కరుణ్ ఐదు సెంచరీలు చేశాడు.

## 'ఐపీఎల్‌ను బాయ్‌కట్ చేయండి'..
## భారత్‌పై అక్కసు వెల్లగక్కిన ఇంజమామ్

స్పోర్ట్స్ న్యూస్,02 మార్చి(క్రాంతిన్యూస్ ): ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు పాకిస్తాన్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. అయితే 29 ఏళ్ల తర్వాత తమ దేశంలో జరుగుతున్న ఐసీసీ టోర్నీలో ఆతిథ్య పాకిస్తాన్ మాత్రం పూర్తిగా తేలిపోయింది. న్యూజిలాండ్, భారత్ చేతిలో వరుస ఓటములను చవిచూసిన పాకిస్తాన్ జట్టు.. ఈ మెగా టోర్నీ గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది.

దీంతో పాక్ జట్టుపై ఆ దేశ మాజీ క్రికెటర్లు, అభిమానులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. మరోవైపు టీమిండియా మాత్రం వరుస విజయాలతో తమ సెమీస్ బెర్త్‌ను బెర్త్‌ను ఖారారు చేసుకుంది. కాగా పాకిస్తాన్ ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో భారత్ మాత్రం తమ మ్యాచ్‌లను దుబాయ్ వేదికగా ఆడుతోంది.

భద్రత కారణాల రీత్యా తమ జట్టును పాక్‌కు పంపేందుకు బీసీసీఐ నిరాకరించించింది. దీంతో ఐసీసీ ఈ ఈవెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తోంది. ఈ క్రమంలో భారత జట్టుపై పాకిస్తాన్ క్రికెట్ దిగ్గజం ఇంజమామ్ ఉల్ హక్ మరోసారి తన అక్కసును వెల్లగక్కాడు. బీసీసీఐకి వ్యతిరేకంగా అన్ని క్రికెట్ బోర్డులు ఏకం కావాలని ఇంజమామ్ విషం చిమ్మాడు.





"ఛాంపియన్స్ ట్రోఫీ విషయం పక్కన పెట్టండి. ప్రపంచంలోని టాప్ ప్లేయర్లందరూ ఐపీఎల్‌లో పాల్గొంటారు. కానీ భారత ఆటగాళ్లు మాత్రం ఇతర ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్‌ల్లో పాల్గోనరు. అందుకు వారి క్రికెట్ బోర్డు అంగీకరించదు. కాబట్టి ఇతర క్రికెట్ బోర్డులు కూడా తమ ఆటగాళ్లను ఐపీఎల్ ఆడేందుకు ఎన్‌వోసీ జారీ చేయకూడదు. ఈ విషయంపై అన్ని క్రికెట్ బోర్డులు ఒకే తాటిపై రావాలని" ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇంజమామ్ పేర్కొన్నాడు.

అయితే ఒక్క పాకిస్తాన్ మినహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్లందరికి ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి ఉంది. ఐపీఎల్ ప్రారంభంలో పాకిస్థాన్ ఆటగాళ్లు టోర్నీలో పాల్గొనేవారు. ఐపీఎల్ మొదటి ఎడిషన్(2008) లో చాలా మంది పాక్ ప్లేయర్లు ఐపీఎల్‌లో ఆడారు.

అయితే ముంబైలో జరిగిన ఉగ్రవాద దాడి తరువాత పాక్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిషేధిం?చారు. కాగా బీసీసీఐ మాత్రం తమ ఆటగాళ్లను విదేశీ లీగ్‌లలో ఆడేందకు అనుమతించదు. ఒక ఇండియన్ క్రికెటర్ ఓవర్సీస్ లీగ్‌లు ఆడేందుకు అర్హత సాధించాలంటే ఐపీఎల్‌తో సహా భారత క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలి.



# శివంగి సవాల్

మూవీ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ):'అందరి జీవితంలో గుడ్ డే, బ్యాడ్ డే అని ఒకరోజు ఉంటుంది. కానీ, నా జీవితంలో రెండూ ఒకేరోజు జరిగాయి" అంటోంది ఆనంది. మరి ఆరోజు ఏం జరిగింది.. దాని వల్ల తన జీవితం ఎన్ని మలుపులు తిరిగింది? తెలియాలంటే 'శివంగి' చూడాల్సిందే. ఆనంది టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని దేవరాజ్ భరణి ధరన్ తెరకెక్కించారు. పి.నరేశ్‌బాబు నిర్మించారు. వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ఈ నెల 7న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రంలో సత్యభామగా ఆనంది భిన్న కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆమె జీవితంలో జరిగిన కొన్ని చేదు సంఘటనల వల్ల తనెలాంటి సవాళ్లు ఎదుర్కోనుందన్నది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. "సత్యభామ రా.. సవాల్ చేయకు సంపేస్తా" అంటూ ఆఖర్లో ఆమె చెప్పిన డైలాగ్ ట్రైలర్‌కు ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రానికి సంగీతం: ఏహెచ్ కాషిఫ్ – ఎబినేజర్ పాల్, ఛాయాగ్రహణం: భరణి కె.ధరన్.

# ఆ వీడియోలతో నాకు సంబంధం లేదు

మూవీ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ): సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోన్న తన వీడియోలను ఉద్దేశించి బాలీవుడ్ నటి విద్యా బాలన్ తాజాగా ప్రత్యేక సందేశం రిలీజ్ చేశారు. ఆ వీడియోలతో తనకు ఏమాత్రం సంబంధం లేదని, అవన్నీ ఏఐ టెక్నాలజీతో క్రియేట్ చేసిన డీప్ ఫేక్‌వని చెప్పారు. నెటిజన్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



సోషల్‌మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో ఈ మధ్యకాలంలో నాకు సంబంధించిన పలు వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే, అవన్నీ ఏఐ జనరేటెడ్‌వి. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ వీడియోలను సృష్టించడం లేదా వ్యాప్తి చేయడంలో నా ప్రమేయం లేదు. అందులోని కంటెంట్‌ను కూడా నేను ఏమాత్రం అంగీకరించను. కాబట్టి, సోషల్‌మీడియాలో వీడియోలు షేర్ చేసేముందు దయచేసి వాటి గురించి పూర్తి సమాచారం తెలుసుకోండి. ఏఐ జనరేటెడ్ కంటెంట్ మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉంది. అప్రమత్తంగా ఉండండి" అని విద్యా బాలన్ పేర్కొన్నారు. డీప్ ఫేక్ టెక్నాలజీ వల్ల ఇప్పటికే ఎంతోమంది నటీమణులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రష్మిక, దీపికా పదుకొణె, కత్రినా కైఫ్, అలియా భట్ వంటి తారలు ఈ టెక్నాలజీ బాధితులే.

సినిమాల విషయానికి వస్తే.. విద్యాబాలన్ కీలక పాత్ర పోషించిన 'భూల్ భూలయ్యా 3' గతేడాది విడుదలై విజయాన్ని అందుకుంది. కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆమె మల్లిక

# రేస్‌లో రకుల్?



మూవీ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ): 'మేరే హస్బెండ్ కీ బీవీ' సినిమాతో ఈ ఏడాది ప్రేక్షకులను పలకరించిన కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. ఇప్పుడామె బాలీవుడ్‌లో మరో చిత్రంలో నటించనున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు సైఫ్ అలీఖాన్ ప్రధాన పాత్రలో నటించనున్న 'రేస్ 4'లో భాగం కానున్నట్లు సమాచారం. బాలీవుడ్‌లో 'రేస్' ఫ్రాంచైజీ చిత్రాలు మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు భాగాలుగా విడుదలై సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న ఈ ఫ్రాంచైజీల్లో నాలుగో భాగం రానుంది. దీన్ని రమేశ్ తౌరాని నిర్మించనున్నారు. ప్రస్తుతం శరవేగంగా స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.


# రీఎంట్రీకి సిద్ధమైన రంభ



మూవీ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ): ఒకప్పుడు అగ్ర కథానాయికల్లో ఒకరిగా రాణించింది రంభ. తొంభై దశకంలో యువతరంలో మంచి క్రేజ్ సంపాదించుకొని పలు విజయవంతమైన చిత్రాల్లో భాగమైంది. కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రంభ మాట్లాడుతూ 'సినీరంగంలోకి పునరాగమనానికి ఇదే సరైన సమయం అనుకుంటున్నా. నా వయసుకు తగినట్లు చాలెంజింగ్ రోల్స్ చేయడానికి సిద్ధంగా ఉన్నా. మంచి పాత్రల ద్వారా తిరిగి ప్రేక్షకుల అభిమానం సంపాదించుకోవాలనుకుంటున్నా' అని చెప్పింది.

# హిమాలయాల్లో అఖండ పోరు!

మూవీ న్యూస్,02 మార్చి (క్రాంతిన్యూస్ ): హిమగిరుల్లో పోరుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం ఆయన.. దర్శకుడు బోయపాటి శ్రీను కలిసి చేస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. వీళ్ల కలయికలోనే వచ్చి విజయవంతమైన సినిమా 'అఖండ'కు కొనసాగింపుగా రూపొందుతోంది. రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్త, ఆది పినిశెట్టి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా ఇటీవలే హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. కాగా, తదుపరి కొత్త షెడ్యూల్‌ను ఈ నెల రెండో వారం నుంచి హిమాలయాల్లో చిత్రీకరించేందుకు బోయపాటి సిద్ధమవుతున్నారు.



దీనికోసం ప్రస్తుతం ఆయన హిమాలయాల్లోని పలు అందమైన ప్రదేశాల్లో రెక్కీ నిర్వహిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో బాలయ్యకు సంబంధించిన అఖండ పాత్రపై కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఈ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలకృష్ణ రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా దసరా సందర్భంగా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఫైట్స్: రామ్–లక్ష్మణ్, కూర్పు: తమ్మిరాజు, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోష్ డిటాకె.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com